# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 01.08.2025 | 24 క్యారెట్లు 10,003.00 | కిలో వెండి 1,25,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:214

www.vishalabharati.com


ఫిరాయింపు ఎమ్మెల్యేలు.. న్యాయ నిపుణుల

# సలహా తీసుకోనున్న స్పీకర్



- కాంగ్రెస్‌లోకి మారిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి
- న్యాయ నిపుణుల సలహా తీసుకోనున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్
- బీఆర్ఎస్ శాసనసభ్యులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాము
- రాజకీయ పార్టీ ఫిరాయింపులు నియంత్రించకపోతే ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తాయి

2 లో



# 1000 పేజీల్లో కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పించింది

- జస్టిస్ ఘోష్ జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందించారు
- అడ్డగోలుగా ప్రాజెక్టులను నిర్మించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది
- ప్రాథమిక నివేదికల్లోనూ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు
- అవకతకవకలపై న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై తన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి,

మిగతా 2 లో



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మరోసారి తెలంగాణ రాజకీయం వేడెక్కింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు చేసిన కామెంట్స్‌తో..ఆ మందిపై వేటు ఖాయమన్న టాక్ బయలుదేరింది. బీఆర్ఎస్‌లో గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఈ సారి కాస్త క్లియర్ కట్ డైరెక్షన్నే ఇచ్చింది. మూడు నెలల్లోపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు స్పష్టం చేసింది సుప్రీం.



# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటి..?



2 లో

- మరోసారి తెలంగాణ రాజకీయం వేడెక్కింది
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు ఖాయమన్న టాక్
- ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఈ సారి కాస్త క్లియర్ కట్ డైరెక్షన్
- మూడు నెలల్లోపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలి
- ఎమ్మెల్యేలపై చర్యల విషయంలో కోర్టు టైం బాండ్ ఫిక్స్
- ఫిరాయింపుల విషయంలో గతంలోనే నోటీసులు జారీ చేసింది
- పది మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురి విషయంలో సీరియస్ అలిగేషన్స్
- హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేలపై వేటు వేసిన అంశం చర్చకు




# ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్

- తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి
- బీసీ రిజర్వేషన్ల అంశం పైన ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ కొత్త కార్యాచరణ సిద్ధం
- ప్రతిపక్ష బీఆర్ఎస్ కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది
- కరీంనగర్ లో బహిరంగ సభకు నిర్ణయించింది
- పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక భేటీ నిర్వహించారు
- త్వరలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు

మిగతా 2 లో

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశం పైన ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ కొత్త కార్యాచరణ సిద్ధం చేసింది. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. కరీంనగర్ లో బహిరంగ సభకు నిర్ణయించింది. కాగా, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ కీలక భేటీ నిర్వహించారు. అనేక అంశాల పైన చర్చించారు. త్వరలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు. తిరిగి రాజకీయంగా కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు కీలక మలుపుగా మారుతున్నాయి. - విశాలభారతి, స్టేట్ బ్యూరో



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన పోస్ట్ చేశారు. మరో 3 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని.. పార్టీ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ.. ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరి ఇంతకు ఈ ఉప ఎన్నికలు ఎక్కడ రాబోతున్నాయి.. అసలు ఇప్పుడు వీటి ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే.. ఇందుకు కారణం ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు గురువారం వెలువరించిన తీర్పు వల్ల. దీనిపై స్పందిస్తూ కేటీఆర్ ఇలా పోస్ట్ చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు

# ఉప ఎన్నికలకు సిద్ధం కావాలి: కేటీఆర్

కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన ప్రకటన చేశారు

- మరో 3 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి
- పార్టీ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ ఎక్స్‌లో పోస్ట్
- ప్రస్తుతం ఇది రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది
- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంపై సుప్రంకోర్టు గురువారం కీలక తీర్పు
- రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాల్సిన సమయం వచ్చేసింది

మిగతా 2 లో

# అజ్జూ భాయ్‌కే జూబ్లీహిల్స్..?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్న దానిపై సస్పెన్స్



- సీటు కోసం మైనార్టీ, కమ్మ, బీసీ సామాజిక వర్గాల నేతలు పోటీ
- మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ వైపే ఈసారి కూడా పార్టీ అధిష్టానం మొగ్గు
- కమ్మ సామాజిక వర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేసే అంశం కూడా పరిశీలన
- అక్టోబర్‌లో ఉప ఎన్నిక జరగవచ్చనే అంచనాలో ఉన్న అధికార కాంగ్రెస్
- తాజాగా 25 మంది కార్పొరేషన్ చైర్మన్లను కూడా రంగంలోకి దింపింది

2 లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీచేసే అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్న దానిపై సస్పెన్స్ క్రమంగా వీడుతోంది. ఈ సీటు కోసం మైనార్టీ, కమ్మ, బీసీ సామాజిక వర్గాల నేతలు పోటీ పడుతున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ వైపే ఈసారి కూడా పార్టీ అధిష్టానం మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. కమ్మ సామాజిక వర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేసే అంశం కూడా పరిశీలనలో ఉందని, టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్‌ను బరిలో దించే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకోవైపు బీసీ కోటాలో నవీన్ యాదవ్ పేరు కూడా విన్పిస్తున్నా.. మైనార్టీ వర్గం వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపుతుందనే అభిప్రాయం పార్టీవర్గాల్లో వ్యక్తమవుతోంది. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

## ట్రస్ట్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని శ్రీ మహామాయి రాజరాజేశ్వరి దేవాలయం నందు ఏర్పాటు చేసినా వీరశైవాగమ గురుకులం ట్రస్ట్ ప్రారంభోత్సవంలో స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఆలయ చైర్మన్ వైఎం ఆగమయ్య , ట్రస్ట్ గౌరవాధ్యక్షులు విశ్వేశ్వరయ్య , అధ్యక్షులు నీలకంఠ స్వామి, కార్యదర్శి ఎస్ఎం మహేష్, తో పాటు మిగతా కార్యవర్గ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్
# ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటి..?



ఎమ్మెల్యేలపై చర్యల విషయంలో కోర్టు టైం బాండ్ ఫిక్స్ చేయడంతో..స్పీకర్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కూడా..అసెంబ్లీ కార్యదర్శిపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో..స్పీకర్ ఆఫీస్‌కు గతంలోనే నోటీసులు జారీ చేసింది కోర్టు. ఇప్పుడు సుప్రీం ఉత్వర్తులతో బంతి మరోసారి స్పీకర్ కోర్టులోకి వచ్చింది.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురి విషయంలో సీరియస్ అలిగేషన్స్ ఉన్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి గెలిచి..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీ కంటెస్ట్ చేశారు. దీంతో ఫిరాయింపు విషయంలో దానం నాగేందర్ క్లియర్‌గా దొరికిపోయినట్లు అయింది. ఇక మరో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కండువా వేసుకొని ప్రచారం చేశారు.

ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంకట్రావు ప్రచారం చేసిన వీడియోలు ఉన్న నేపథ్యంలో ఆయన కూడా ఫిరాయింపుల పరిధిలోకి రావడం ఖాయమంటున్నారు. కడియం శ్రీహరి తన కూతురు కావ్యను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బలపరుస్తూ బీఫామ్‌పై సంతకం చేశారని అంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. ఈ విధంగా కడియం శ్రీహరి కూడా ఫిరాయింపుల పరిధిలోకి వస్తారని చర్చ జరుగుతోంది. ఇక మిగతా ఏడు మంది ఎమ్మెల్యేలు మాత్రం..ఫిరాయింపుల నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో తాము చేరలేదని కేవలం దేవుడి కండువా మాత్రమే కప్పుకున్నామంటూ చెప్పుకొస్తున్నారు.

**కాంగ్రెస్ పార్టీ స్పందన ఇదే..**

కోర్టు చెప్పిన ప్రకారం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేలపై వేటు వేసిన అంశం చర్చకు వస్తోంది. ఇక్కడ కూడా సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌తో స్పీకర్ చర్యలు తీసుకోక తప్పదని అంచనా వేస్తున్నాయి బీఆర్ఎస్ వర్గాలు. ఇదిలా ఉంటే..కాంగ్రెస్ పార్టీ కూడా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు విషయంలో 2014 నుంచి జరిగిన వాటన్నింటిపైన చర్చ జరగాలంటూ కొత్త మెలిక పెడుతోంది. ఎమ్మెల్యేల అనర్హత అంశం స్పీకర్ పరిధిలోని అంశమని చెప్తూ కవర్ చేస్తోంది.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సుప్రీంకోర్టు కామెంట్స్‌పై రియాక్ట్ అయ్యారు. న్యాయస్థానం సూచనలపై న్యాయ సలహా తీసుకుని డెసిషన్ తీసుకుంటానంటున్నారు. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం ఎటువైపు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు సూచనల ప్రకారం అసెంబ్లీ స్పీకర్ ఆ పది మంది ఎమ్మెల్యేలపై వేటు వేస్తారా.? లేక సీరియస్ అలిగేషన్స్ ఉన్న ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై యాక్షన్ తీసుకుంటారా.? అసలు స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది ఉత్కంఠ రేపుతోంది.

ఒకవేళ పది మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు అతిపెద్ది సెమీఫైనల్ ఫైట్ రావడం పక్కా. కనీసం ముగ్గురి మీద యాక్షన్ తీసుకున్నా..తెలంగాణ రాజకీయం మరింత హీటెక్కడం కూడా ఖాయం. ఒకవేళ స్పీకర్ సుప్రీం డైరెక్షన్స్‌ను లైట్ తీసుకుంటే న్యాయస్థానం మూడు నెలల తర్వాత ఎలా రియాక్ట్ అవుతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది. అప్పటికీ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై డెసిషన్ తీసుకోకపోతే.. సుప్రీం ఏం చేయబోతుందన్నది ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసే అవకాశం ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల జంపింగ్ ఎపిసోడ్ మన రాష్ట్రంలోనే కాదు..నేషనల్ టాపిక్ అవుతోంది. స్పీకర్ వేటు వేసినా.. వేయకున్నా.. సుప్రీం ఇన్వాల్వ్ అయినా ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ హాట్ టాపిక్ కొనసాగుతూనే ఉండే అవకాశం కనిపిస్తోంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్ ఈ మూడు నెలల్లో అయినా ముగింపు లభిస్తుందా లేదా అనేది చూడాలి మరి.

## ఉప ఎన్నికలకు సిద్ధం కావాలి: కేటీఆర్



- **కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన ప్రకటన చేశారు**
- **మరో 3 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి**
- **పార్టీ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ ఎక్స్‌లో పోస్ట్**
- **ప్రస్తుతం ఇది రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది**

**(మొదటి పేజీ తరువాయి)**
అంశంపై సుప్రంకోర్టు.. గురువారం నాడు కీలక తీర్పు వెల్లడించింది. ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. చేసిన పోస్ట్ సంచలంగా మారింది. 'సత్యమేవ జయతే' అంటూ మొదలుపెట్టి.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని కేటీఆర్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. 'రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాల్సిన సమయం వచ్చేసింది.

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు చట్టవిరుద్ధంగా ఈ పని చేశారని చెప్పడానికి దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన బీఆర్ఎస్ లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. పార్టీ ఫిరాయింపులు జరిగిన ఈ 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు ఈ ఎలక్షన్‌కు రెడీగా ఉండాలి' అని పిలుపునిస్తూ కేటీఆర్ పోస్ట్ చేశారు.

రెండు సంవత్సరాల క్రితం అనగా 2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి, తెలంగాణ స్పీకర్‌కు పిటిషన్లు ఇచ్చారు. కానీ దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో.. ముందు హైకోర్టు.. ఆ తర్వాత సుప్రీంకోర్టులో ప్రత్యేక లీవ్ పిటిషన్ వేశారు.

ఈక్రమంలో దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. ఫిరాయింపు పిటిషన్‌పై ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు స్పీకర్‌కు 3 నెలల సమయం ఇచ్చారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు.. న్యాయ నిపుణుల
# సలహా తీసుకోనున్న స్పీకర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సుప్రీంకోర్టు ఆదేశాలపై న్యాయ నిపుణుల సలహా తీసుకోనున్నట్లు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం తెలిపారు. అధికార కాంగ్రెస్‌లోకి మారిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సుప్రీంకోర్టు ఆదేశాల పట్ల స్పందిస్తూ, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ గతంలో చేసిన ప్రసంగాల ప్రకారం కోర్టులు రాష్ట్రపతిని, స్పీకర్లను ప్రశ్నించలేవు అని గుర్తు చేశారు. అయితే, "సుప్రీంకోర్టు ఆదేశాల పూర్తి కాపీ అందిన తర్వాత న్యాయ నిపుణులతో సంప్రదిస్తాం. భవిష్యత్ కార్యాచరణను మీకు తెలియజేస్తాం" అని ప్రసాద్ కుమార్ పీటీఐకి ఫోన్ ద్వారా తెలిపారు.

ఈ అంశంపై అడిగిన ప్రశ్నకు స్పీకర్... సమాధానమిస్తూ, కాంగ్రెస్‌లోకి మారిన ఆ బీఆర్ఎస్ శాసనసభ్యులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, వారు సమాధానం ఇవ్వడానికి కొంత సమయం కోరారని చెప్పారు.

**సుప్రీంకోర్టు కీలక ఆదేశం...**

రాజకీయ పార్టీ ఫిరాయింపులు నియంత్రించకపోతే ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తిని కలిగి ఉంటాయని సుప్రీంకోర్టు గురువారం అభిప్రాయపడింది. అందుకే, అధికార కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఈ ఆదేశం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**సుదీర్ఘ జాప్యం..**

ఈ అనర్హత పిటిషన్లపై ఏడు నెలలకు పైగా నోటీసులు కూడా జారీ చేయకపోవడాన్ని సుప్రీంకోర్టు విమర్శించింది. కేవలం తమ జోక్యం తర్వాతే స్పీకర్ నోటీసులు జారీ చేశారని కోర్టు పేర్కొంది.

**స్పీకర్ పాత్ర...**

స్పీకర్ పదో షెడ్యూల్ కింద ట్రైబ్యునల్‌గా వ్యవహరిస్తారని, ఈ విషయంలో ఆయనకు ఎలాంటి రాజ్యాంగపరమైన మినహాయింపు ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**ప్రొసీడింగ్‌లను ఆలస్యం చేయవద్దు...**

అనర్హత పిటిషన్లు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు విచారణను ఆలస్యం చేయడానికి ప్రయత్నించవద్దని కూడా కోర్టు ఆదేశించింది. అలా చేస్తే వారికి వ్యతిరేకంగా ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని హెచ్చరించింది.

**పార్లమెంటుకు సూచన...**

**శాసనసభ స్పీకర్లకు అనర్హత నిర్ణయాలు అప్పగించే ప్రస్తుత యంత్రాంగం రాజకీయ ఫిరాయింపులను సమర్థవంతంగా అరికట్టడంలో సహాయపడుతుందా లేదా అనేది పార్లమెంటు పునరాలోచించాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది.**
**సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మధ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. స్పీకర్ తీసుకోబోయే నిర్ణయంపై అందరి దృష్టి నెలకొంది.**

# 1000 పేజీల్లో కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్

**(మొదటి పేజీ తరువాయి)**
భారతదేశ మొదటి లోక్‌పాల్ అయిన జస్టిస్ ఘోష్ ఈ నివేదికను జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందించారు. 2023లో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు తలెత్తిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాంట్రాక్టుల కోసం ఈ ప్రాజెక్టును కట్టిందని.. నాణ్యతను గాలికొదిలేసి అడ్డగోలుగా ప్రాజెక్టులను నిర్మించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. ఆ తర్వాత విజిలెన్స్, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీల ప్రాథమిక నివేదికల్లోనూ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు.

ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అవకతవకలపై న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తర్వాత 2024 మార్చిలో జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఈ కమిషన్ ఏర్పాటైంది. కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. 115 మందిని విచారించి సాక్ష్యాలను నమోదు చేసింది. విజిలెన్స్ నివేదికలను కూడా విశ్లేషించింది.

ఈ వ్యవహారంలో అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ముఖ్యమంత్రి కేసీఆర్ సహా.. నీటి పారుదలశాఖలో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను విచారించి నివేదక తయారు చేశారు.

మొదట జూన్ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, కమిషన్ కార్యకలాపాలు మేలో ప్రారంభమ య్యాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన, 115 మంది సాక్షుల విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్ నివేదికల పరిశీలన వంటి వివిధ కారణాల వల్ల గడువును పొడిగిస్తూ వచ్చిన ప్రభుత్వం ఇవాళ నివేదికను స్వీకరించింది. దీనిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు



అందించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చేపట్టే చర్యలు, బాధ్యులపై ఎలాంటి చర్యలు ఉంటాయనే విషయంపై ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



## చెరువుల సమస్యలు పరిష్కరించండి

**హైడ్రా కమిషనర్ ని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, విశాలభారతి:**
నియోజకవర్గంలోని చెరువుల పూడిక తీత, గుర్రపు డెక్క, సుందరీకరణ వంటి పనులను పూర్తి చేయాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గురువారం బుద్ధ భవన్ లో హైడ్రా ఆఫీసులో కమిషనర్ రంగనాథ్ ని కలిసి నియోజకవర్గంలోని కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు, పటేల్ కుంట, రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువులలో సుందరీకరణ పూడిక తీత వంటి విషయాలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్, కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే**

**చర్లపల్లి, విశాలభారతి:**
ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లో గవర్నమెంట్ స్థలాలు కబ్జాలు చేసి, అక్రమంగా నిర్మాణాలకు పాల్పడుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని కోరారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. గురువారం బుద్ధ భవన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వివరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వ భూమినీ అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రను విజయవంతం చేయాలి

**ఆర్మూర్, విశాలభారతి:**
ఆగస్ట్ రెండు,మూడు తేదీలలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సిడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి కోరారు. నందిపేట్ మండల కేంద్రంలోని గురువారం మున్నూరు కాపు సంఘం భవనంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రెండవ తేదీ సాయంత్రం ఆలూరు నుండి ఆర్మూర్ వరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రలో పాల్గొననున్నారని తెలిపారు. నందిపేట్ మండలంలోని ప్రతి బూతు నుండి పదిమంది కార్యకర్తలు రావాలని కోరారు. రెండవ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గగ్గుపల్లి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద మహిపాల్, ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, ఐలాపూర్ ఐలాపూర్ పిఏసిఎస్ చైర్మన్ మీసాల సుదర్శన్, సీనియర్ నాయకులు పిప్పర సాయ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేష్, ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, తుక్కన్న, సిరిగిరి శ్రీనివాస్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి రాజకీయంగా కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానికి అందటంతో ఈ విచారణకు హాజరైన దీని పైన పార్టీ నేతలతో చర్చిస్తున్నారు. అదే విధంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన అనర్హత కేసులో సుప్రీం కోర్టు మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తీర్పు వెలువరించింది. ఈ అంశం పైన న్యాయ నిపుణుల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. ఇక.. బీసీ రిజర్వేషన్లు.. బనకచర్ల అంశం పైనా కేసీఆర్ ఫోకస్ చేసారు బనకచర్ల ప్రాజెక్టును నిలువరించేందుకు ఒకవైపు క్షేత్రస్థాయిలో ప్రజలను పోరాటాలకు సమాయత్తం చేస్తూనే, మరోవైపు సుప్రీంకోర్టులో న్యాయం పోరాటం చేసేందుకు కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు.

బీసీ రిజర్వేషన్ల అంశం పైనా కేసీఆర్ కార్యాచరణ ఖరారు చేసారు. దీని కోసం పోరాటానికి సిద్ధం అని పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మేరకు ఉద్యమ కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. కరీంనగర్‌లో ఆగస్టు 8న బీసీ బహిరంగసభతో బీసీ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు. కాంగ్రెస్ ఆగస్టు 5 నుంచి మూడు రోజుల పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ కేంద్రం గా కార్యక్రమాలు ఖరారు చేసింది. కాగా, కరీంనగర్ సభ తరువాత కేసీఆర్ ఢిల్లీ వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ బీసీ నాయకులతో కలిసి ఆయన ఈ పర్యటన చేపట్టనున్నారు. రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఆవశ్యకతను వివరించాలని డిసైడ్ అయ్యారు. ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ సభలకు నిర్ణయించారు. ఇప్పుడు కేసీఆర్ చాలా రోజుల తరువాత తిరిగి ప్రజల్లోకి వస్తుండటం.. రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు.

## అజ్జూ భాయ్‌కే జూబ్లీహిల్స్..?

**ప్రతి మంత్రి పరిధిలో కొందరు చైర్మన్లు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఈ ఏడాది అక్టోబర్‌లో ఉప ఎన్నిక జరగవచ్చనే అంచనాలో ఉన్న అధికార కాంగ్రెస్ ఇప్పటినుంచే గెలుపు వ్యూహాలకు పదును పెడుతోంది. ఇప్పటికే సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్‌లకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. తాజాగా 25 మంది కార్పొరేషన్ చైర్మన్లను కూడా రంగంలోకి దింపింది. ప్రతి మంత్రి పరిధిలో కొందరు చైర్మన్లు బూత్‌స్థాయిలో పనిచేసేలా కార్యాచరణ రూపొందించింది.

కార్పొరేషన్ చైర్మన్లు కేస వేణు, పటేల్ రమేశ్‌రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, ముువ్వా విజయ్‌బాబు, మానాల మోహన్‌రెడ్డి, బంద్రు శోభారాణి, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గుత్తా అమిత్‌రెడ్డి, ఇనగాల వెంకట్రామిరెడ్డి, శివసేనారెడ్డి, బెల్లయ్య నాయక్, తాహెర్ బిన్ అహ్మద్, లక్ష్మణ్ యాదవ్, రాయల నాగేశ్వరరావు, ఒబేదుల్లా కొత్వాల్, ఈరవత్రి అనిల్, జంగా రాఘవరెడ్డి, రియాజ్, ఎన్.ప్రీతంలను ముగ్గురు మంత్రుల పరిధిలో పనిచేయాల్సిందిగా టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఆదేశించారు. సోషల్ మీడియాకు మన్నె సతీశ్, సాంస్కృతిక బృందాలకు పుంజాల అలేఖ్య, వెన్నెల, వికలాంగ ఓటర్ల ప్రచారానికి ముత్తినేని వీరయ్య వర్మలు సారథ్యం వహించేలా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కార్పొరేషన్ చైర్మన్లతో.. మంత్రి పొన్నంతో కలిసి మరో మంత్రి తుమ్మల నాగేశ్వరావు తన నివాసంలో భేటీ అయ్యారు. పోలింగ్ బూత్ స్థాయిలో అమలు చేయాల్సిన కార్యాచరణపై వారితో చర్చించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
01.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ప్రజా ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు

**సీరోల, విశాలభారతి:**
ప్రజా ప్రభుత్వం పాలనలోనే పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ అన్నారు.. సీరోలు మండలం కొత్తూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అయన పంపిణి చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అదేశాల మేరకు గ్రామం లో లబ్ధిదారులకు వారి గ్రామంలో నే రేషన్ కార్డు లు పంపిణి చేయడం జరుగుతుందని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీరోలు తహసీల్దార్ పున్నం చందర్.పంచాయతీ కార్యదర్శి అశోక్. సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి.ఉపాద్యక్షులు బుడిగె లక్ష్మయ్య. మలిశెట్టి వేణు. రేషన్ డీలర్ మలిశెట్టి సత్యనారాయణ. యూత్ నాయకులు రాయభారపు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చింతపల్లిలో వెలుగులు నింపిన కాంగ్రెస్

**సీరోల్, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం చింతపల్లి గ్రామంలో జులై 31వ తేది ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచింది. గత పదేళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తూ అల్లాడిన వందలాది పేద కుటుంబాలకు, ఆ తీరని నిరాశకు ముగింపు లభించిన రోజు అది. డిప్యూటీ స్పీకర్ డా. రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, తహసీల్దార్ పూర్ణచంద్రరావు తదితరులు కలసి ఈ పథకాన్ని అమలు చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలు, యువత %–% అందరూ నూతన కార్డులు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. "ఇది కేవలం రేషన్ కార్డు కాదు %–% జీవన గౌరవానికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు," అని స్థానికులు భావిస్తున్నారు. గత పాలకులు లెక్క చేయని ఈ గ్రామానికి, కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసినట్లు ప్రజలు భావిస్తున్నారు. ఇంటికే వచ్చిన ప్రభుత్వం పథకాలు, పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. ప్రజలు ఉత్సాహంగా "ఇదే నిజమైన ప్రజాస్వామ్యం" అంటూ కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు.



## ఘనంగా జర్నలిస్ట్ రోషయ్య పుట్టినరోజు వేడుకలు

**కురవి, విశాలభారతి:**
టియుడబ్ల్యూజే(ఐజేయు) కురవి మండలం ఉపాధ్యక్షుడు రోశయ్య పుట్టినరోజు వేడుకలను ఆ సంఘం ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో శాలువాతో సన్మానించి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, టియుడబ్ల్యూజే (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో- కన్వీనర్ బేతమల్ల సహదేవ్, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు గుగులోతు రవినాయక్, తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేష్, జిల్లా విద్యార్థి సంఘాల నాయకుడు బానోత్ దేవేందర్, కురవి జర్నలిస్ట్ లు పొన్నబోయిన వెంకన్న, కొప్పుల శ్రీనివాస్, కమాటం నాగేశ్వరరావు, కొల్లూరి గణేష్, కురవి సోషల్ మీడియా ప్రతినిధి దడిగల రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్, కార్మిక సంఘ నాయకులు కలగూర నాగరాజు, మాజీ వార్డు సభ్యులు బానోతు లక్ష్మణ్ నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు బాదే నాగన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బూర్గుల ఉపేందర్, లాలు నాయక్, అమర్నాథ్, ఇరుగు సత్యం, వెంకన్న, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం లాంటిదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో 15 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షల 90 వేలు చెక్కులను ఆయా బాధితుల కుటుంబ సభ్యులకు జగదీశ్వర్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో లేని విధంగా తెలంగాణ ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు.పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని,స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
జనహిత పాదయాత్రలో భాగంగా తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేపట్టినటువంటి పాదయాత్రను వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో ఆ యొక్క జనహిత పాదయాత్రలో పాలుపంచుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్ అలీ, ప్రభాకర్ యాదవ్, మరియు ప్రవీణ్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి



**తిరుమలగిరి, విశాలభారతి:**
రైతు వ్యవసాయ పొలంలో కలుపుతిస్తుండగా పొలంలో గుర్తుతెలియని పాముకాటుకు గురై అదే గ్రామానికి చెందిన కన్యబోయిన పుష్ప(43) అనే మహిళ మృతి చెందిన సంఘటన తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం గ్రామంలో జరిగింది.ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం అనంతారం గ్రామానికి చెందిన కన్నె కంటి పరమేష్ కౌలుకు తీసుకున్న భూమిలో మృతురాలితోపాటు మరో పదిమంది నారుతీస్తుండగా గుర్తు తెలియని పాము కాటు వేయడంతో వెంటనే 108కు సమాచారమిచ్చారని తెలిపారు. మృతురాలుని 108 లో ఆసుపత్రికి తరలించగానే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతురాలికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

# ఎట్టకేలకు చిక్కిన చిరుత



- ట్రెక్ పార్కులో పులిని బంధించిన ఫారెస్ట్ అధికారులు
- జూ పార్కుకు తరలింపు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఎట్టకేలకు చిరుత చిక్కింది. కొన్ని రోజులుగా భయాందోళన సృష్టిస్తున్న పులిని ఫారెస్ట్ అధికారులు బోనులో బంధించారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవుల వ్యాస్ నగర్ గ్రేహౌండ్స్‌లో ఇటీవల చిరుత కనిపించిన విషయం తెలిసిందే. మూడు రోజుల క్రితం అదే చిరుత గోల్కొండ సమీపంలో రోడ్డు దాటుతూ సీసీ కెమెరాల్లో దృశ్యాలు నమోదైన విషయం విధితమే. చిరుతను బంధించేందుకు ఫారెస్ట్ అధికారులు 14 ట్రాప్ కెమెరాలు, అదేవిధంగా మూడు బోన్లు ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు చిరుత మంచిరేవులలోని ట్రెక్ పార్క్ లో ఉనట్లు అంచనాకు వచ్చి పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు. బోన్లలో మేక పిల్లలను ఎరగవేశారు. ఈ నేపథ్యంలో చిరుతను ట్రెక్ పార్కులోని గేటు వద్ద అధికారులు గురువారం ఉదయం బోనులో బంధించినట్లు చిలుకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్ వెల్లడించారు. అనంతరం దానిని వాహనంలో జూ పార్కుకు తరలించారు. హడలెత్తించిన చిరుత ఎట్టకేలకు పట్టుబడడంతో అధికారులతో పాటు జనం ఊపిరిపించుకున్నారు.



## నవోదయ మెటీరియల్ పంపిణీ

**డోర్నకల్, విశాలభారతి:**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న గౌడ్ సహకారంతో (సుమారు 2000 రూపాయలు విలువచేసే)తెచ్చిన నవోదయ మెటీరియల్ ను ముఖ్యఅతి థిగా విచ్చేసిన చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంద జయ గారు విద్యార్థులకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తప్పనిసరిగా నవోదయ సీటు సాధించేలా కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లక్ష్మయ్య ,రాజేశ్వరి గణేష్, క్రాంతి , తదితరులు పాల్గొన్నారు.


## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్

**మహబూబాబాద్, విశాలభారతి:**
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇందిరా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా




ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు. జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, దప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో సుదర్శన హోమం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో( గౌరెల్లి గుట్ట) స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేకం సుదర్శన హోమం కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి సమస్త గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు అన్ని పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘ నాయకురాలు యువజన సంఘాల నాయకులు యువకులు ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు నీడూరు రాజు,గ్యార దివ్యదాస్, చిట్టి గారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోట్లగూడెం విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

- ప్రాథమిక పాఠశాలకు యూ-డైస్ కోడ్ కేటాయించాలని డిఈవోకు వినతిపత్రం అందజేత.



**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కాంచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఏజెన్సీ ప్రాంతమైనటువంటి మోట్లగూడెం అనే గ్రామంలో పాఠశాల గత 22 సంవత్సరాలుగా మూతపడటం వలన పిల్లలకు విద్యాభివృద్ధి ఆటకం కలుగుతుందని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మాళోత్ శాంతికుమార్, కేళోత్. సాయికుమార్ అన్నారు. కావున 2003 వ సంవత్సరంలో మూతపడి పిల్లలకు అనేక రకాలుగా ఇబ్బంది కలుగుతున్నప్పుడు ఉపాధ్యాయులు, ఊరి ప్రజలు, నాయకులు, సహాయ సహకారాలతో పిల్లలను పాఠశాలలో చేర్చి మళ్లీ పున పున ప్రారంభించడం జరిగిందని అన్నారు. పిల్లలు పాఠశాలలో చేరినప్పటికీ వారికి మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కుల వసతి, ఏకరూప దుస్తులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారుతుందని, ప్రస్తుతం ఈ పాఠశాలలో డిప్యూటేషన్ కింద ఒక ఉపాధ్యాయుని నియమించడం జరిగిందని అన్నారు. టెంపరరీ గా కాకుండా ఒక ఉపాధ్యాయుని పర్మినెంట్గా నియమించి వెంటనే యూ డైస్ కోడ్ కనుక అమలు చేయాలని డిఈవో కు విన్నవించారు. డిఎస్ఎఫ్ఐ వినతిపత్రానికి డిఈవో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ నేతలు సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, దేవేందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
01.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలో ఉన్న శ్రీ సంతోష్ ఫెర్టిలైజర్, సిరి సీడ్స్, ఫెర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా. యూరియా స్టాక్ వివరాలు,సరిపోను యూరియా ఉందా అని అడిగి తెలుసుకొని స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి ఎంఆర్పి కంటే ఎక్కువ ధరలకు అమ్మకూడదని, అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో దివ్య,ఎంపిడిఓ సురేష్ కుమార్, ఏఈఓ సాగర్ పాల్గొన్నారు.

## ఎన్నో సవాళ్లతో డ్యూటీ ..
# ఇప్పుడు రెస్ట్ తీసుకోండి


రాచకొండ సీపి సుధీర్ బాబు

**నేరేడ్మెట్, విశాలభారతి:** ఎన్నో సవాళ్లతో డ్యూటీలు చేశారు, ఇప్పుడు ఎటువంటి టెన్షన్లు లేకుండా రెస్ట్ తీసుకోవాలని పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను కోరారు. గురువారం నేరెడ్మెట్ లోని కమీషనరేట్ ఆఫీసులో రిటైర్మెంట్ పొందిన స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డీసీపీ టివి హనుమంతరావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం సుగుణ, సీసీఎస్ ఎల్ బి నగర్ సబ్ ఇన్స్పెక్టర్, మహమ్మద్ షర్ఫుద్దీన్, కంట్రోల్ రూమ్ సబ్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ సీఐ సెల్ మహమ్మద్ ఫైజుద్దీన్, ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వి సాగర్ రావు, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ మహమ్మద్ షంషీర్ ఖాన్ లను సీపీ సుధీర్ బాబు సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి, తమ సేవలు అందించినందుకు అభినందించారు.
పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చట్ట విరుద్ధంగా హాలోపతి వైద్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** తేదీ 21 జూలై 2025న డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఎంబిబిఎస్( ఓ ఎస్ ఎం), ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం (ఓయూ) నుండి వచ్చిన ఫిర్యాదు ప్రకారం,ఎంబీబీఎస్ అర్హత లేకుండా సాధారణ ప్రజలకు తాము డాక్టర్లగా ప్రకటించుకొని చట్టవిరుద్ధంగా అలోపతి వైద్యం అభ్యసిస్తూ అలోపతి మందులు సూచిస్తున్నట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలుపడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్ర మెడికల్ కమిటీ బృందం అకస్మిక తనిఖీలను నిర్వహించారు, తనిఖీల్లో భాగంగా 1. శ్రీ బాలాజీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ విజయనగర్ కాలనీ నందు నిర్వహిస్తున్నటువంటి కొంపల్లి రాంబాబు 2. శ్రీ విజయ బ్రహ్మేంద్ర ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ కుంట్లూరు రోడ్డు నందు నిర్వహిస్తున్న విశ్వనాధుల రాఘవాచారి 3. శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ తో పాటు హనుమాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కుంట్లూర్ రోడ్డు నందు నిర్వహిస్తున్న వనం వినోద్ కుమార్ పైన పేర్కొన్న వ్యక్తులు ఎంబిబిఎస్ అర్హత కలిగిన వైద్యులుగా చెప్పుకుంటూ చట్ట విరుద్ధంగా అనధికారికంగా అలోపతి మందులు సూచించడం ద్వారా ఇంజక్షన్లు ఇస్తూ చికిత్స చేస్తున్నారు, వారు రోగులకు చికిత్స చేయడానికి బహుళ పడకలను ఏర్పాటు చేసి చట్ట విరుద్ధంగా రోగులకు ఇంజక్షన్లను తోపాటు iv - ఫ్లూయిడ్స్ మొదలైనవి ఇస్తూన్నారని, హయత్ నగర్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## డిపిఆర్ఓ ఎడ్ల రమేష్ కుమార్ను ఘనంగా సన్మానించిన
# పాలకుర్తి శ్రీకాంత్



**తిరుమలగిరి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎడ్ల రమేష్ కుమార్ గత 30 సంవత్సరాలుగా పౌర సంబంధాల శాఖలో పనిచేసి అందరి మన్ననలు పొంది, గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో పాలకుర్తి శ్రీకాంత్ ఘనంగా సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు సమస్యలపై బార్ కౌన్సిల్ చైర్మన్‌కు వినతి



**మణుగూరు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టులో అదనపు కోర్టు ఏర్పాటు అవసరమని కోరుతూ మణుగూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు గోకుల రామారావులను కలసి కోరారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మణుగూరు బార్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని బార్ కౌన్సిల్ చైర్మన్ తో పాటు కౌన్సిల్ సభ్యులను కలిసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మణుగూరు న్యాయస్థానం పరిధిలో పెరుగుతున్న కేసుల నిబద్ధతను దృష్టిలో ఉంచుకొని అదనపు కోర్టు ఏర్పాటు అవసరం ఉందని బార్ కౌన్సిల్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బార్ కౌన్సిల్ నాయకులు, సమస్యను త్వరలోనే హైకోర్టు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారన్నారు. జూనియర్ న్యాయవాదుల సమస్యలను తెలపగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నేతలు హామీ ఇచ్చారన్నారు. చైర్మన్ ను మణుగూరు బార్ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మణుగూరు బార్ కమిటీకి చైర్మన్ నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్. వి. రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్రా రవికుమార్, లైబ్రరీ సెక్రటరీ గురు కృష్ణ, స్పోర్ట్స్ సెక్రటరీ కామసాని వీర మధుసూదన్, కమిటీ సభ్యులు రుద్ర వెంకట్, న్యాయవాదులు అంకం సర్వేశ్వరరావు, వాగబోయిన రమేష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించేందుకే
# మార్నింగ్ వాక్
### GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**ఎల్బీనగర్, విశాలభారతి:** మన్సూరాబాద్ డివిజన్‌లోని సిందూర్ ఎన్క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హై రేంజ్ అపార్ట్‌మెంట్స్ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పై స్థానికులు పలుమార్లు విజ్ఞప్తులు చేసిన విషయాలను GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.
ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కలిసి ఉదయం ప్రజలతో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ, ప్రత్యక్షంగా రోడ్లు, డ్రైయినేజీ, పారిశుద్ధ్యం, నీటి నిలిచిపోవడం, పార్కింగ్ సమస్యలు తదితర అంశాలను పరిశీలించి వెంటనే స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి యంత్రాల సహాయంతో, జిహెచ్ఎంసి సిబ్బందితో సమస్యలను పరిష్కారానికి కృషి చేశారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..15 సంవత్సరాల చరిత్రలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్ ట్యాక్స్ లు కడుతున్న ప్రజల వద్దకే వెళ్లి సమస్యల పరిష్కారం కోసం, కావాల్సిన అభివృద్ధి పనులను స్వయంగా అడిగి అధికార యంత్రాంగాన్ని మానిటరింగ్ చేయడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. విజయవాడ నేషనల్ హైవే రోడ్డు మార్గంలో ఎల్బీనగర్ చౌరస్తా నుండి LPT మార్కెట్ వరకు సబ్ రోడ్ అభివృద్ధి పనులకు 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరలో పనులు కూడా ప్రారంభం అవుతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ, అనంతరాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయసారథి, భాస్కర్ రెడ్డి, పరమేశ్వర్, శ్రీధర్ రెడ్డి, జిహెచ్ఎంసి పలు శాఖల అధికారులు, సిబ్బంది మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణకు
# కరాటే చాలా అవసరం
### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్

**చౌటుప్పల్, విశాలభారతి:** ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ,కరాటే చాలా అవసరమని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద గల ప్రతిభ వొకేషనల్ జూనియర్ కళాశాల,శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విధ్యార్థినులకు ఉచిత కుంగ్ ఫూ,కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ,కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎస్ ఐ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ విధ్యార్దులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్,ఫేస్బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విధ్యార్దులు విధ్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి ఛేయాలని సూచించారు. ఇలాంటి విద్యార్థుల ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, లింగస్వామి, రాజు,నిరంజన్, బాలక్రిష్ణ, రాజేష్, జ్యోతి, రజిత, నవ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, రాణి, విధ్యార్థినీ విధ్యార్దులు మరియు తదితరులు పాల్గొన్నారు.





## మొక్కను నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం 'వన మహోత్సవం'.అందులో భాగంగానే దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషాతో కలిసి మొక్కను నాటిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. పాల్గొన్న అధికారులు,ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకురాళ్లు,మహిళా సంఘం సభ్యులు,యువజన నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం ఉదయం డివిజన్లోని దుర్గా నగర్ కాలనీలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను సంబంధిత సిబ్బందితో కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోవు కాలంలో కాలనీవాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వెంకటనారాయణ, శ్రీనివాస్, వీరస్వామి, లింగస్వామి, శంకర్, వెంకటేష్, నగేష్, గణపతి రావు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## టీజీఎస్ ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ మనోజ్

**తిరుమలగిరి, విశాలభారతి:** తుంగతుర్తి పద్మశాలి భవన్ లో సూర్యాపేట జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య కమిటీని ఎన్నుకోవడం జరిగింది . దీనికి అధ్యక్షులుగా రాజారాం , ప్రధాన కార్యదర్శిగా తిరుమలగిరి మండల%శీ% మామిడాలకు చెందిన ఇస్లావత్ మనోజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇస్లావత్ మనోజ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గిరిజనులకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ను ముఖ్యంగా యువకులు ముందుకు నడపాలని అన్నారు. ప్రతి గ్రామంలో తెలంగాణ గిరిజన సమాఖ్య కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు అలాగే తన ఎన్నికకు సహకరించిన అందరికీ కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి అనేకమంది గిరిజనులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో పాల్గొన్న కీసర ఆర్డీఓ

**కీసర, విశాలభారతి:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసరలో గురువారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి కలిసి మొక్కలు నాటారు. కీసర తటాకం లే ఔట్ లోనీ జెమ్మి చెట్టు వద్ద వన మహోత్సవంలో బాగంగా గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విధార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్బంగా కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరిదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి చెట్లు లేనిదే మానవ జీవితానికి మనుగడ లేదన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలో 100 రోజుల కార్యక్రమంలో బాగంగా ఈరోజు వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది అని తెలిపారు. పార్టీలకు అతీతంగా అలాగే మాజీ ప్రజాప్రతినిధులు అందరికీ అలాగే విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,ఎంపీటీలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**కురవి, విశాలభారతి:** కొరివి మండల కేంద్రంలోని ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా నడుస్తున్న సిద్ధార్థ పాఠశాల గుర్తింపుని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు కనీసం టాయిలెట్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పాఠశాలలో బీఈడీ టీచర్లు లేకుండానే 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని అన్నారు ఈ సంవత్సరం సిద్ధార్థ హాస్టల్లో ప్రారంభించిన, సరైన సౌకర్యాలు లేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకుండా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి సిద్ధార్థ పాఠశాల గుర్తింపుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు వంశీ అరుణ్ యాకన్న మహేష్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
01.08.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com


## 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థులచే షూ పంపిణీ

**దేవరుప్పుల, విశాలభారతి:**
సింగరాజుపల్లి లోని హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల లోని 15 మంది విద్యార్థులకు షూ (బూట్ల)ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబటి అంజయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నీర్మాల ప్రధానోపాధ్యాయుడు కిరన్ కుమార్,పూర్వ విద్యార్థులు రాపాక రమేష్,కొంగరి మురళి, నోముల సతీష్,జోగు మహేందర్, సోమరాజు, నరేష్ మరియు రాపాక శ్రీలత, అంగన్వాడీ టీచర్ శ్రీలత ఆయా లక్ష్మి పాల్గొన్నారు. ఈ సంద



ర్భంగా పూర్వ విద్యార్థుల ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంజయ్య బాస్కుల అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల ప్రవర్తనంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటిశ్రీకాంత్ అన్నారు. వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ, వీడియో కాలనీలలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శశిరేఖ, పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పలు సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణలో భాగంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలలో నీరూ నిల్వ ఉండకుండా చూడాలని, ఎఫ్సీఐ, వీడియో కాలనీలలో మౌళికవసతులు కల్పించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పిఎసి ఛైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి,డి ఈ దుర్గా ప్రసాద్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, సి ఓ లక్ష్మీ, ఎంటమాలజి ఏ ఈ చిన్న రమావత్, శానిటేషన్ ఎస్ ఆర్ పి మహేష్, ఎస్ ఎఫ్ లు, ఎఫ్సీఐ, వీడియో కాలనీల వాసులు సుప్రజా, ఉమాకిషన్, రవీందర్ రెడ్డి, సమ్మెట ప్రసాద్, మధుసూదన్ రెడ్డి,జ ఏం శంకర్,విజయ్,అనిల్,హైమద్ అలీ, యూన్యూస్ చంద్రకళ, హరికృష్ణ జితేందర్ శర్మ, రామకృష్ణ,శ్రీనివాస్, కాలనీ వాసులు, పలు శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో మేలు

- పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్ధిదారులకు గురువారం ఉదయం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో సి యం ఆర్ ఎఫ్ చెక్కులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ ఛైర్మన్ సి హెచ్ భాస్కర చారి,తుర్క యంజాల్ మునిసిపల్ కాంగ్రేస్ అధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- జడ్పి హెచ్ ఎస్ దేవరుప్పుల విద్యార్థులకు కలెక్టర్ ప్రేరణ

**దేవరుప్పుల, విశాలభారతి:**
జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గురువారం నాడు జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎస్ దేవరుప్పుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల మధ్యాహ్నభోజన రికార్డులను, ఉపాధ్యాయులటీచింగ్ డైరీలు, యూనిట్ ప్లాన్లు మరియు ఇతర రికార్డులను తనిఖీ చేసారు. పాఠశాలలో త్రాగునీటి వసతిని, చేతులు శుభ్రపరచుకునే కుళాయి నీటిని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో అనేక విషయాలు మాట్లాడారు. విద్యార్థులు ఏ సమయంలో నిద్ర లేస్తారు, ఉదయం, సాయంత్రం ఏ సబ్జెక్టులు చదువుతారు, మొదటి ఎఫ్ ఏ పరీక్షలలో ఎన్ని మార్కులు వచ్చాయి, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. గణితంపై విద్యార్థులు ఎక్కువ దృష్టి పెట్టి సాధన చేయాలని, భవిష్యత్ చదువుకు అది ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు డైరీలను పరిశీలించి వాటిని రోజూ చక్కగా అనుసరించాలని సూచించారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమఫలితాలు సాధించాలని, జిల్లా స్థాయి ర్యాంకులు పొందేలా చదవాలని ప్రేరణతో కూడిన సందేశం అందించారు. పాఠశాల ఎన్ రోల్ మెంట్ పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. దేవరుప్పుల ఎంపిడివో తాటి సురేశ్, ఎంఈవో జి. కళావతి కలెక్టర్ గారి వెంట ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు రేఖ, రంజిత కుమారి, ప్రకాశ్, యాదగిరి, జయకర్ తదితరులు కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి ఉపేంద్ర-బాలరాజు దంపతుల కూతురు అర్చన-సందీప్ యాదవ్ వివాహం మండలకేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,నాయకులు సుడిగెల హనుమంతు,ఇదునూరి నరసింహా రెడ్డి,తోటకురి దశరథ,తోటకూరి కిష్టయ్య,కారుపోతుల భిక్షపతి,తీగల నత్తయ్య, శీల తిరుమలేష్,వంగ అర్జున్,రామచంద్రు,కొండయ్య, చింత పరుశరాములు తదితరులు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన

- ప్రజల వద్దకు కాంగ్రెస్ ప్రజా చైతన్య అభివృద్ధికి నాంది
- వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
ప్రజల వద్దకు కాంగ్రెస్ పాలన, ప్రజాస్వామ్యంలో ప్రజలే పరమాధికారులని, వారి ఆశయాలు,అవసరాలు,సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యమన్నారు. టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర, శ్రమదానంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుండి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పాదయాత్ర తెలంగాణలో కొత్త చైతన్యం కార్యక్రమంలో పాల్గొనేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కుటుంబ సభ్యులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి హృదయాలను గెలుచుకోని కాంగ్రెస్ పార్టీ సంకల్పించిందని, ప్రజల సమస్యలు వినడం,వాటి పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక న్యాయం సాధించడం ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యం అని,ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం ద్వారా వారి విశ్వాసాన్ని పొందడం,అభివృద్ధి పథకాలను వారికి అందుబాటులోకి తేవడం కాంగ్రెస్ ప్రాధాన్య కర్తవ్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం,ఉపాధి రంగాల్లో ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణలో సీఎం సహాయనిధి,విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాసంస్థల్లో సదుపాయాలు,రైతుల కోసం మద్దతు ధరలు వంటి పథకాలు రూపుదిద్దుకున్నాయన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజమైన ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తోందని, ప్రజలతో మమేకమై వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు, కాంగ్రెస్ ప్రతి ఇంటికీ చేరి ప్రజలతో కలిసి ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తీగల సోమయ్యను పరామర్శించిన పల్లా

మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తండ్రి తీగల సోమయ్య (70) కిడ్నీ సంబంధిత వ్యాధితో జనగామ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రీతి కిడ్నీ సెంటర్ లో శస్త్ర చికిత్స జరుగగా నేడు హాస్పటల్ కు వెళ్ళి తీగల సోమయ్యను పరమర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లాసుందర్ రాంరెడ్డి. వారి వెంట మాజీ మండల అద్యక్షుడు బస్వ మల్లేశం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, సీనియర్ నాయకులు కారుపోతుల భిక్షపతి,కోతి ప్రవీణ్,వంగ అర్జున్, శీల తిరుమలేష్ యాదవ్,చింత పరుశరాములు,తునికి యాకయ్య,తదితరులున్నారు.

– దేవరుప్పుల, విశాలభారతి



## క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల, విశాలభారతి:**
మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం జనగామ-సూర్యాపేట రహదారి ప్రాంగణం ఆవరణలో జిల్లా మేఘన మహిళా సంఘం అధ్యక్షురాలు పులిపంపుల మమత ఏర్పాటు చేసిన వనిత మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషాతో కలిసి ప్రారంభించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆండాలు,ఎంపిడిఓ తాటి సురేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్, మహ్మద్ రసూల్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,దేవరుప్పుల,కామారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, ఓడపల్లి పుల్లయ్య, మండల నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవీందర్,మహ్మద్ జాకీర్,తోటకూరి పాండు కృష్ణ,రామచందర్ నాయక్,రెడ్డి రాజుల రమేశ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకురాళ్లు,మహిళా సంఘం సభ్యులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్పేట్ నుండి జేబీఎస్‌కు బండ్లగూడ డిపో బస్సు సర్వీస్



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ నుండి బండ్లగూడ డిపోకు చెందిన బస్ సర్వీసులను శుక్రవారం నుండి ప్రారంభం కానుంది అని పెద్ద అంబర్పేట్ బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... పెద్ద అంబర్పేట్ నుండి జేబీఎస్ కు కొత్త సర్వీస్ మీ ప్రయాణానికి మరింత సులభతరంగా చేయనుంది. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 8:15 నిమిషాలకు పెద్ద అంబర్పేట్ నుండి బయలుదేరి జేబీఎస్ కు 290 బి /పి నెంబర్ గల బస్సు రవాణాపై ఆధారపడి వారికి అలాగే ప్రవేట్ వాహనాలపై ఆధారపడకుండా ప్రభుత్వ రవాణాను ఉపయోగించుకోవాలనుకునేవారు ఈ సర్వీస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో పర్యావరణ పరిరక్షణలో కూడా ఇది తన వంతు సహాయం చేస్తుంది.

ఈ నూతన సర్వీసు బస్సును పెద్ద అంబర్పేట్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మీ సహకారం ఈ సర్వీస్ విజయవంతం కావడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాము అన్నారు.

## అనుమానితులపై నిఘానేత్రం



**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండలం పరిధి గ్రామాలలో పోలీసులు అనుమానితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ఎటువంటి అసంఘటిత కార్యక్రమం జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులను వేలు ముద్రలు సేకరించి పరిశీలిస్తున్నారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కనబడునట్లయితే వెంటనే పరిధి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.